

2లో

## నేటి నుంచి శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
నవంబర్ : 14 మంగళవారం సంపుటి : 27 సంచిక : 252

# మద్యం సీసాలు ఉన్నాయేమో అని

## ఇంటిని సీజ్ చేసిన సెబ్ అధికారులు

- గృహంలో ఎవరు లేనప్పుడు ఎలా సీజ్ చేస్తారని మండిపడిన మాజీ సైనికుడు
- లోపల చూస్తే ఏలాంటి మద్యం కనిపించని వైనం







అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు మండలంలోని సంజీవరాయునిపేట గ్రామంలో మాజీ సైనికుని నివాస గృహంలో మద్యం నిల్వలు ఉన్నాయని ఈ నెల 9 వ తేదీన గిద్దలూరు సెబ్ అధికారులకు ఓ వ్యక్తి వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చాడు. దీనితో అదే రోజు సెబ్ సీఐ అరుణ కుమారి, తన సిబ్బందితో సంజీవరావు పేట గ్రామానికి వెళ్లి ఇంటిని పరిశీలించారు.బయట తాళం వేసి వుండటంతో చుట్టుపక్కల వారి సహాయంతో 2లో

## అలయ పునర్నిర్మాణం కోసం అక్షరాల రూ.25 లక్షల విరాళం







అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయం లోని ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణానికి అక్షరాల ఇరవై ఐదు లక్షల పదకొండు వేల నూట పదహారు రూపాయలు విరాళం ఇచ్చారు. పట్టణానికి చెందిన పేరం సత్యనారాయణ ధర్మపత్ని సౌభాగ్య లక్ష్మి, వీరి కుమారుడు పవన్ కుమార్ ధర్మపత్ని రాధిక వీరి కుమార్తె ప్రజ్ఞలు 2లో

# వైకాపాది కుట్రపూరిత పాలన

**- మాజీ ఎమ్మెల్యే కందుల**



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రంలో కుట్రపూరిత పాలన సాగుతుందని, ప్రతిపక్ష సభ్యులను టార్గెట్ చేసుకుంటూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుతంత్రాలు చేస్తున్నాడని, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే,టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి ఆరోపించారు.కందుల ఆధ్వర్యంలో బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం సోమవారం పట్టణంలోని 28వ వార్డులో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలన కుట్రలు, కుతంత్రాలతో సాగుతోందని విమర్శించారు.73 ఏళ్ల వయసులో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కుట్రపూరితంగా అక్రమ కేసులో ఇరికించి జైలుకు పంపించారని, ఇది వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపులకు పరాకాష్ట అని అన్నారు.ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళల ఓట్లు దండుకున్నారని, ఇప్పుడు ఊరూరా బెల్ట్ షాపులు పెట్టి నాణ్యతలేని మద్యం అమ్మి ప్రజలను ఆర్థికంగా,ఆరోగ్యపరంగా నాశనం చేస్తూ వేలకోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేసిన రంజాన్ తోఫా ఇప్పుడు వైసిపి ప్రభుత్వం లో ఏమైందని, మైనార్టీలకు లోన్లు ఎక్కడికి పోయాయని, మైనార్టీలకు విదేశీ విద్య ఎటు పోయిందో తెలియలేదని, షాదీఖానాల నిర్మాణం జరగలేదని మైనారిటీల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తెలిపారు.మార్కాపురంలో వైసీపీ నాయకుల దురాగతలకు అంతే లేదని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే ప్రజలు బతికి బట్ట కట్టే అవకాశం లేదని తెలిపారు. చావు అంచుల వరకు వెళ్లి వచ్చానని ఇక తన ముందున్న లక్ష్యాలు రెండే అని మొదటిది మార్కాపురం జిల్లా సాధించడం, 2లో

## నేటి నుంచి శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు

అగ్ని న్యూస్, శ్రీశైలం: నంద్యాల జిల్లాలోని శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఈనెల 14 నుంచి డిసెంబర్ 12 వరకు కార్తీక మాసోత్సవాలు కొనసాగనున్నాయి. భారీగా భక్తులు హాజరుకానుండటంతో అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. రద్దీ రోజులైన శని, ఆది, సోమవారాలు,సెలవు దినాల్లో స్పర్శ దర్శనాలు, సామూహిక అభిషేకాలను రద్దుచేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు తెలిపారు. మిగతా రోజుల్లో 4 విడతలుగా స్పర్శ దర్శనాలు కొనసాగుతాయని, టికెట్లు ఆన్లైన్లో అందుబాటులో ఉంటాయన్నారు.

# వైకాపాది కుట్రపూరిత పాలన

రెండవది వచ్చే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించటమే తన జీవితాశయమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ తెలుగుదేశం నాయకులు నాలి కొండయ్య యాదవ్,, పఠాన్ ఇబ్రహీం, ఖాన్,28 వార్డు తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం సీసాలు ఉన్నాయేమో అని ఇంటిని సీజ్ చేసిన సెబ్ అధికారులు

ఇంటి యజమాని, మాజీ సైనికుడు మోడీ వెంకటేశ్వర్లు ఫోన్ నంబర్ సేకరించి అతనితో ఫోన్ లో మాట్లడారు. మాజీ సైనికుడు, నేను బెంగుళూరు లో ఉన్నానని, మా ఇంట్లో ఎటువంటి మద్యం లేదని,నేను గ్రామానికి వస్తున్నానని చెప్పారు. అయితే ఇంటిని రెవిన్యూ అధికారుల, మధ్యవర్తుల సమక్షంలో సెబ్ అధికారులు సీజ్ చేశారు. సోమవారం మాజీసైనికుడు గ్రామానికి చేరుకుని, సెబ్ సీఐ కి ఫోన్ చేసి గ్రామానికి వచ్చాను అని చెప్పడంతో ఆమె తన సిబ్బందితో పాటు, పోలీసుల సహాయంతో సంజీవరావు పేట కు వచ్చారు. మాజీ సైనికుని ఇంటి వద్దకు వెళ్లగా, మాజీ సైనికుడు అతని కూతురు సెబ్ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. మేము లేకుండా ఉన్నప్పుడు ఇంటిని ఎలా సీజ్ చేస్తారని, గ్రామంలో మా పరువు పోయినట్లు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గ్రామంలో మోడీ వెంకటేశ్వర్లు గురించి విచారణ జరిపి చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదని, మా ఇంట్లో నలుగురం ఆర్మీలో ఉన్నామని, మద్యం అమ్మి బ్రతకాల్సిన అవరం లేదని వారు తెలిపారు. దాదాపుగంటన్నర పాటు వాదన జరిగింది. సెబ్ అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ సైనికుడు డిమాండ్ చేశాడు. ఎస్ఐ మహేష్ సంఘటన స్థలానికి చేరుకుని, మాజీ సైనికునితో మాట్లాడుతూ మీరు ఫిర్యాదు చేయండి, తప్పుడు సమాచారం ఇచ్చిన వారికి పిలిపించి మీ సమక్షములో విచారిస్తామని చెప్పడంతో సీజ్ చేసిన ఇంటి తాళాలు తీయడానికి మాజీ సైనికుడు అనుమతి పత్రం మీద సంతం చేశారు. సెబ్ అధికారులు ఇంటిని సోద చేయగా, ఎటువంటి అక్రమ మద్యం దొరకలేదు. సెబ్ సీఐ మాజీ సైనికునితో మాట్లాడుతూ,వచ్చిన సమాచారం మేరకు మేము మా కర్తవ్యం నిర్వహించామని ,తప్పుడు సమాచారం ఇచ్చిన వ్యక్తిని గుర్తించి పై అధికారులకు తెలిపి వారి ఆదేశాలతో తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆలయ పునర్నిర్మాణం కోసం అక్షరాల రూ.25 లక్షల విరాళం

సోమవారం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి కి చెక్ అందచేశారు. ఈ సందర్భంగా పేరం సత్యనారాయణ మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణం కోసం తనకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి, దాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెనుగొండ కేశవరావు, సాయిబాబా దేవస్థానం కమిటీ కార్యదర్శి గోపాలుని హరిహరరావు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు బొగ్గరపు శేషయ్య,ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# 8 మంది పేకాట రాయుళ్లు అరెస్టు



అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో ఉన్న రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో పేకాటాడుతున్న 8మందిని మార్కాపురం రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లునాయక్ అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి ఒక లక్ష 37 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

# నేడు 100 అడుగుల జాతీయ జెండా తో జనగణమన



అగ్ని న్యూస్, మార్కాపురం: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నేటి ఉదయం 8 గంటలకు విద్యార్థుల చేత 100 అడుగుల జాతీయ జెండా తో జనగణమన గీతాన్ని ఆలపిస్తున్నట్లు జనగణమన గ్రూప్ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల కృష్ణ, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ డాక్టర్ చెప్పలి కనకదుర్గ పాల్గొంటారని తెలిపారు. జనగణమన కార్యక్రమం తర్వాత అల్పాహార కార్యక్రమం ఉంటుందని, అల్పాహారం నటరాజ్ హెూటల్ ప్రసాద్, కొనగండ్ల ఆత్మానంద రావులు ఏర్పాటు చేస్తున్నట్లు గుంటక సుబ్బారెడ్డి తెలిపారు. గడియారం స్తంభం వద్ద ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు జనగణమన గీతం రేడియో లో ప్రసారం అవుతుంది. ఈ క్రమంలో గుంటక సుబ్బారెడ్డి, పివి కృష్ణారావు తదితరులు స్థానికంగా ఉండే వారితో కలిసి నిలపడి జాతీయ గీతం ఆలాపన చేస్తూ, ప్రజల్లో దేశభక్తి పెంచే విధంగా కృషి చేస్తున్నారు. దేశం పట్ల గౌరవం ఉన్నవాళ్ళంతా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని గుంటక సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## తంగిరాలపల్లె లో బాబు ష్యూరిటీ



అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని తంగిరాలపల్లి గ్రామం లో సోమవారం భవిష్యత్తుకు గ్యారెంటీ-బాబు ష్యూరిటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగాల అబ్రహం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురించి వివరించారు. టీడీపీ మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నక్కా శ్రీను బీసీ సెల్ కమిటీ మీడియా కోఆర్డినేటర్ తోకల ఎల్లయ్య,లింగాల ఆశీర్వాదం, లింగాల నాగరాజు, కాటపోగు నాగభూషణం, లింగాల చిన్న కాశయ్య పాల్గొన్నారు.

## నేటి నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండల కేంద్రము త్రిపురాంతకం లోని గ్రంథాలయంలో 56 గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరుగుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల వెంకట సుశీల తెలిపారు.సోమవారం చైర్మన్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకులు ఝాన్సీ,జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వెంకట పిచ్చయ్య, వైసీపీ మండల కన్వీనర్ సింగారెడ్డి పోల్ రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ దగ్గుల వేణుగోపాల రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, ఆది నారాయణ రెడ్డి, నాగభూషణం, మల్లారెడ్డి, సురేష్, పాల్గొన్నారు.

## విజయవాడ కు తరలిరండీ - సిపిఎం నాయకుడు రఘురాం



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధిని సాధించడం లక్ష్యంగా ఈనెల 15న విజయవాడ లో నిర్వహించే ప్రజాస్వామ్య పరిరక్షణ భేరీ కి తరలిరావాలని సిపిఎం నాయకుడు రఘురాం కోరారు. సోమవారం మండలంలోని రాజుపాలెం, సోమేపల్లి, త్రిపురాంతకం, ఎండూరి వారి పాలెం, మేడపి గ్రామాల్లో సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇ కార్యక్రమంలో జి రాజా రామయ్య, కరిము నిషా, చెన్నకేశవులు, సుబ్బారావు, కాసిం తదితరులు పాల్గొన్నారు.



## అవినీతికి నిలువుటద్దం వైసీపీ

**- మాజీ ఎమ్మెల్యే కందుల**

అగ్ని న్యూస్, పొదిలి: రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతుందని, వైసిపి ప్రభుత్వం అవినీతికి నిలువుటద్దంలా మారిందని, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి తీవ్రంగా ఆరోపించారు. సోమవారం ఆయన పొదిలి పట్టణంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని, ప్రజల సొమ్ముకు భద్రత లేకుండా పోయిందని వివరించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో వ్యవహరించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని, మార్కాపురం నుండి టిడిపి తరపున తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా ఆయన పొదిలి పట్టణ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు, కందుల నారాయణరెడ్డిని బాణాసంచాతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన, నాయకులతో పాటు వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించి భవిష్యత్తుకు గ్యారెంటీ అని హామీ బాండ్లు ఇచ్చారు. కార్యక్రమంలో పెదబాబు, వెంకటేశ్వర రెడ్డి, గునుపూడి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందచేసిన ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, కంభం: అర్ధవీడు మండలంలోని చీమలేటిపల్లి గ్రామానికి నకు చెందిన కౌలు రైతు రేచర్ల రాజయ్య ఇటీవల పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల అభ్యర్ధన మేరకు అర్ధవీడు సర్పంచి మునగాల వసంతమ్మ,మౌలాలి, అంకయ్య,రంగారెడ్డి, అర్ధవీడు తదితరులు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు ని కలిసి పరిస్థితి వివరించారు.ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద వీరి కుంబానికి ఏడు లక్షల రూపాయలు ఆర్ధిక సహకారం అంద జేశారు. మృతుని కుటుంబ సభ్యులు, ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.



# యువత సారథ్యంలో.. శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ అభివృద్ధి పనులు









అగ్ని న్యూస్, తర్లుపాడు: తర్లుపాడు గ్రామం లో చెరువు కట్ట వద్ద వెలిసిన శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయం వద్ద యువత సారథ్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. మలమూత్ర విసర్జనతో దుర్వాసనతో అధ్వాన్నంగా ఉన్న శ్రీ పోలేరమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో దాతల సహాయ సహకారాలతో మట్టి తోలించి చదును చేశారు. ఈ ఆలయ ప్రాంగణం లో మట్టితోలించడానికి జెసిబి,డోజర్ ,ట్రాక్టర్లకు డీజిల్ కొరకు ఆర్థిక సహాయాన్ని కీ.శే.వాడేల వెంకటసుబ్బయ్య కుమారులు వాడేల మురళి బాబు వీరి కుమారులు పవన్,రాకేష్ సహకరించారు. ఉచితంగా జెసిబిని కె.వి.ఆర్ ఎర్త్ మూవర్స్ తర్లుపాడు కోలగట్ల సత్యనారాయణ రెడ్డి ఏర్పాటు చేశారు. మట్టిని చదును చేసేందుకు శ్రీ వల్లూరమ్మ డోజర్స్ శ్రీరాములు వీరి ధర్మపత్ని గోసు రమణమ్మ ఏర్పాటు చేశారు. ఉచితంగా మట్టిని తోలెందుకు ట్రాక్టర్లు కుందురు చిన్న కాశి రెడ్డి, కాలంగి పెద్ద శ్రీనివాసులు, కొండ బాలసుబ్బయ్య బ్రదర్స్, గుమ్మడి కుమార్,గాలి రంగారెడ్డి, బోసు నాగరాజు, గోసు వెంకటేశ్వర్లు ఏర్పాటుచేశారు.గుంతలో ఉన్న ఆలయ ప్రాంగణాన్ని ఎత్తు లేపి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పారు.దీపావళి పర్వదినం సందర్భంగా శ్రీపోలేరమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం, చిన్నారులతే ప్రత్యేక నృత్యాలు, కోలాట కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి శాశ్వత దాతలుగా కీ.శే. ఈల శ్రీనివాసులు, వీరి ధర్మపత్ని ఈర్ల నాశరమ్మ వాగ్దానం చేశారు. చుట్టూ మూడు కటాంజనాలు కీ.శే ఈర్ల శ్రీనివాసులు వీరి ధర్మపత్ని ఈర్ల నాశరమ్మ ఏర్పాటు చేశారు. ఆలయ ఆర్చి ప్రధాన ముఖ ద్వారం మొత్తం నిర్మాణానికి కనిగిరి కాసిరెడ్డి ధర్మపత్ని కీ.శే సీతమ్మ వీరి కుమారులు, చలమారెడ్డి,గాలిరెడ్డి,రామకృష్ణ రెడ్డి,వాగ్దానం ఇచ్చారు.ఆలయ ప్రాంగణంలో చుట్టూమెష్ ఏర్పాటు కొరకు గాదం శెట్టి గిరి, నేర్లెళ్ళ సుబ్బారావు,నేరెళ్ల జనార్దన్,కీ.శే. చినమనగుండం సుబ్బయ్య, కొలగట్ల భాస్కర్ రెడ్డి, వెన్నా చిన్న సత్యనారాయణ రెడ్డి, గోసు శంకర్ స్వామి,వారు ముందుకు వచ్చి వాగ్దానం చేశారు.పోలేరమ్మ తల్లి, పోతురాజు చుట్టూ ఫ్లోర్ నిర్మాణానికి జవ్వాజి జనార్దన్వాగ్దానం చేశారు. మాజీ ఎంపీపీ కుందురు వెంకటరెడ్డి మూడు ట్రక్కుల కంకర ఇచ్చుటకు వాగ్దానం చేసి ఉన్నారు. మొట్ట మొదటి సారిగా ఎన్నడూ కనీ వినీ ఎరగని రీతిలో అన్నదానము, కోలాట ప్రదర్శన, వైభవంగా నిర్వహించారు.దీపావళి సందర్భంగా విద్యుత్ అలంకరణ, టెంట్ హౌస్ రావూరి నారాయణ ఉచితంగా ఏర్పాటు చేశారు.యువత సారథ్యంలో గ్రామ దేవత పోలేరమ్మ తల్లీ ఆలయ అభివృద్ధిని చూసి గ్రామప్రజలు అభినందనలు తెలియజేసారు.





ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)